## అధ్యాయము 22

# యాజకులను గూర్చిన నియమావళి (కొనసాగింపు)

రెండు-అధ్యాయాల విభాగంలోని ఈ రెండవ భాగంలో, యాజకులు ప్రత్యేకముగా సంబోధించబడినారు (22:1, 2, 17, 18; 21:1 చూడండి). అర్పణల యొక్క యాజకుల భాగం తినుటను గూర్చి మరియు సరైన జంతువులను మాత్రమే అర్పించవలెను అను అవసరతను గూర్చి యెహోవా సూచనలను ఇచ్చెను. అప్పుడు అర్పణలు చేయునప్పుడు యాజకులు అనుసరించవలసిన వేరే రెండు ఆజ్ఞలను ఆయన చేర్చెను.

ఈ నిబంధనలు నేడు పాఠకులకి అసంభవమని అనిపించవచ్చు. అయితే, దేవుడు నిస్సందేహముగా వాటిని ముఖ్యమైనవిగా భావించెను ఎందుకనగా "నేనే యెహోవాను" అనుదానిని ప్రకటిస్తూ, ఈ నియమాలపై తొమ్మిది సార్లు ఆయన ఆమోదాన్ని ధృఢంగా ప్రకటించెను (22:2, 3, 8, 9, 16, 30, 31, 32, 33). యెహోవా యొక్క పరిశుద్ధ నామము అపవిత్రపరచబడకుండునట్లు ఈ అధ్యాయంలో ఇయ్యబడిన నియమాలను యాజకులు అనుసరించవలెను (22:2, 32). ఈ సందర్భములో దేవుని యొక్క ఆజ్ఞలను అనుసరించుటలో వారు విఫలమైతే, వారి పాపము వారిని మరణ శిక్ష ప్రమాదంలో ఉంచుతుంది (22:9). దేవుని యొక్క నియమాలకు అవిధేయత చూపుట అనునది ప్రజలు యెహోవా యొద్దకు తెచ్చిన "పవిత్ర బహుమతులను" అపవిత్రపరచుటకు దారితీస్తుంది; అలాంటి అపరాధము శిక్షకు అర్హులయ్యేలా చేస్తుంది (22:15, 16). మరియొక విధంగా చెప్పాలంటే, దేవుడు ముఖ్యమైనవిగా పరిగణించిన వివరములను, నేటి పాఠకుడు ఏమని పరిగణిస్తాడు! ఈ భాగంలో ఇయ్యబడిన సూచనలకు అవిధేయత చూపుట మరియు విస్మరించుట ద్వారా పరిశుద్ధమైన దేవుని నామమును యాజకులు లేదా ప్రజలు అపవిత్రపరచకూడదు.

### యాజక భాగము తినుటకు గల అవసరతలు (22:1-16)

ప్రజలు యెహోవాకు అర్పించిన బలులలో భాగమును యాజకుడు పొందునని పుస్తకంలో ముందుగా చెప్పబడిన నియమాలు స్పష్టం చేసాయి.[1] అధ్యాయము (22:1-16) యొక్క మొదటి రెండు పేరాలు ప్రాముఖ్యంగా ఆ యాజక భాగాలు ఎవరి

ద్వారా లేదా ఎలా దహించబడాలి అనుదానిని గూర్చి చెప్పుచున్నాయి.

**ఆచారపరమైన పవిత్రత (22:1-9)**

**[1]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను [2]ఇశ్రాయేలీయులు నాకు ప్రతిష్ఠించువాటి వలన అహరోనును అతని కుమారులును నా పరిశుద్ధనామ మును అపవిత్రపరచకుండునట్లు వారు ఆ పరిశుద్ధమైనవాటిని ప్రతిష్ఠితములుగా ఎంచవలెనని వారితో చెప్పుము; నేను యెహోవాను. [3]నీవు వారితో ఇట్లనుము - మీ తర తరములకు మీ సమస్త సంతానములలో ఒకడు అపవిత్రత గలవాడై, ఇశ్రాయేలీయులు యెహోవాకు ప్రతిష్ఠించు వాటిని సమీపించినయెడల అట్టివాడు నా సన్నిధిని ఉండకుండ కొట్టివేయబడును; నేను యెహోవాను. [4]అహరోను సంతానములో ఒకనికి కుష్ఠయినను స్రావమై నను కలిగినయెడల అట్టివాడు పవిత్రత పొందువరకు ప్రతిష్ఠితమైనవాటిలో దేనిని తినకూడదు. శవమువలని అపవిత్రతగల దేనినైనను ముట్టువాడును స్ఖలితవీర్యుడును, [5]అపవిత్రమైన పురుగునేమి యేదో ఒక అపవిత్రతవలన అపవిత్రుడైన మనుష్యునినేమి ముట్టువాడును, అట్టి అప విత్రత తగిలినవాడును సాయంకాలమువరకు అపవిత్రుడగును. [6]అతడు నీళ్లతో తన దేహమును కడుగుకొను వరకు ప్రతిష్ఠితమైనవాటిని తినకూడదు. [7]సూర్యుడు అస్త మించినప్పుడు అతడు పవిత్రుడగును; తరువాత అతడు ప్రతిష్ఠితమైనవాటిని తినవచ్చును, అవి వానికి ఆహారమే గదా. [8]అతడు కళేబరమునైనను చీల్చ బడినదానినైనను తిని దానివలన అపవిత్రపరచుకొనకూడదు; నేను యెహో వాను. [9]కాబట్టి నేను విధించిన విధిని అపవిత్రపరచి, దాని పాపభారమును మోసికొని దానివలన చావకుండు నట్లు ఈ విధిని ఆచరించవలెను; నేను వారిని పరిశుద్ధ పరచు యెహోవాను.**

యాజకుల ఆచారపరమైన పవిత్రత యొక్క అవసరతను గూర్చి మాట్లాడే సూచనలతో అధ్యాయము ప్రారంభమవుతున్నది. అతడు బలులు అర్పించునప్పుడు మాత్రమే కాదు, అతడు మరియు తన కుటుంబము తనకు కేటాయించిన ఆ బలుల భాగాన్ని తిన్నప్పుడు కూడా అది అవసరమైయున్నది.

**వచనములు 1, 2.** అనుసరించుటకు నియమాలు ఎవరి ఇచ్చారు మరియు అవి ఎవరికి ఇయ్యబడినవి అను వాటిని గూర్చి చెప్తూ వాఖ్యభాగం మొదలవుతుంది: **యెహోవా మోషేకు** ఇచ్చెను; మటియు అతడు యాజకులకు, **అహరోనుకు అతని కుమారులకు** ఇయ్యవలెను.

యాజకులకు ఉన్న ఈ ప్రత్యేక్షతను గూర్చిన కారణాలను ప్రకరణము ఇస్తుంది. **ఇశ్రాయేలీయులు యెహోవాకు ప్రతిష్ఠించువాటితో జాగ్రత్తగా ఉండుటకు** వారు నేర్చుకొనులాగున మోషేకు దేవుడు ఇచ్చిన సూచనలు వారికి అవసరమైయున్నవి.

"జాగ్రత్తగా ఉండవలెను" అను NASB సూచనను అనేక ఆధునిక సంస్కరణలు అంగీకరించినప్పటికీ[2], హెబ్రీ పదమైన נָזַר (*నజర్*) అనుదాని యొక్క అర్థం వలన ఈ వాక్యమును గూర్చిన కొన్ని ప్రశ్నలు తలెత్తాయి. ఉదాహరణకు, "ప్రతిష్ఠితార్పణల ద్వారా వారు ప్రతిష్ఠించబడవలెను," అని NJB, అనువదించినది. R. Laird Harris

ఇలా వ్రాసారు,

> "వారిని వేరుచేయుట" (KJV) లేదా "దూరంగా ఉంచుట" (RSV) అనువాటికన్నా "గౌరవముతో వ్యవహరించు" [NIV] అను అనువాదం సందర్భమునకు సరిపోతుంది. "నజరేతు" అను పదము (*నజర్*) అను క్రియ నుండి వచ్చినది. ఒక నాజీరుడు కొన్ని విషయాల నుండి తననుతాను దూరంగా ఉంచుకొనుట మాత్రమే కాదు, ఆ విషయములకు సంబంధించి తననుతాను పవిత్రంగా ఉంచుకొనును. *నెజెర్* అనే పదం "వేరుచేయబడిన" లేదా "ప్రతిష్ఠించబడిన"అనే ద్వంద్వ అర్థమును కలిగియుంది. "మిన్" అను విభక్తికి "విస్మయముతో వ్యవహరించుట" . . . అని William Holladay చెప్పారు.
>
> ఒక నజరేతువాడు పాపము నుండి మరియు అపవిత్రతనుండి తననుతాను దూరముగా ఉంచుకొని యెహోవాకు ప్రతిష్ఠితము చేసుకొనుట అను ద్వంద్వ అర్థము అనునది సహజమే. అయితే, 2వ వచనములో, యాజకులు - వారు అర్పించవలసిన బలులనుండి తమనుతాము వేరుచేసుకొనకూడడదని - ఆ బలులను ప్రతిష్ఠితము చేసి, వాటిని గౌరవముతో చేయాలని తెలుస్తోంది. తరువాత వచనములు వివరించినట్లు, యాజకునికి ఏదైనా అపవిత్రత ఉన్నప్పుడు అతడు పరిశుద్ధ విషయాలను ఉల్లంఘించకుండా జాగ్రత్తపడవలెను.[3]

యెహోవా యొక్క **పరిశుద్ధ నామము అపవిత్రపరచబడ**[కుండా] ఉండులాగున ఆయనకు ప్రతిష్ఠితము చేయు బలులపట్ల యాజకులు "జాగ్రత్తగా ఉండవలెను." "అపవిత్రపరచుట" (חָלַל, *చలల్*) అనగా పరిశుద్ధతకు బదులు సాధారణమైనదానిగా లేదా సామాన్యముగా వ్యవహరించుట అని అర్థము. దేవుని పేరును సాధారణముగా లేదా సామాన్యముగా ఎవ్వరూ పరిగణించకూడదు; యాజకులు దాని పవిత్రతను కాపాడుకొనుటకు ప్రత్యేక బాధ్యత కలిగియున్నారు.

**వచనము 3.** ఈ వచనం తరువాత ఆరు వచనాలకు అంశ వాక్యం వలె పనిచేస్తుంది. యాజకులకు, అహరోను యొక్క **సంతతివారికి** (అక్షరాలా, "విత్తనం") శాశ్వతముగా ఈ క్రింది సూచనలు ఇవ్వబడినాయి. నియమం స్పష్టముగా పేర్కొనబడినది. **ప్రతిష్ఠించువాటిని** - అనగా పరిశుద్ధ దేవునికి ఇశ్రాయేలీయులు తన పరిశుద్ధ మందిరములోకి తీసుకువచ్చిన బలులు - **సమీపించి**[న][4] యాజకుడు పవిత్రముగా ఉండవలెను. ఏ యాజకుడైన **అపవిత్రతతో** ప్రతిష్ఠమైన వాటిని సమీపించిన యెడల **నా సన్నిధిని . . . కొట్టివేయబడును.** "కొట్టివేయబడుట" అనగా బహిష్కరణ లేదా ఉరితీయుట అనే ప్రమాదం అని అర్థము.[5]

యాజకులు బలి వ్యవస్థకు సంబంధించి చేసిన ప్రతిదానికి వర్తింపజేయుటకు భాష విస్తృతమైయ్యింది. అందువలన, యాజకుడు అపవిత్ర స్థితిలో ఉన్నప్పుడు బలులు నిర్వహించుటకు నిషేదించబడినాడు.

ఈ సందర్భములో, తరువాత కొన్ని వచనములు స్పష్టం చేసినట్లు, ఈ వాక్యము యొక్క ప్రాథమిక అంశం అనునది బలుల యొక్క యాజక భాగాన్ని తినుట అనుదానితో సంబంధం కలిగియున్నది. యాజకులు వారు తినే ఆహారం యొక్క మూలాన్ని గుర్తుపెట్టుకొనుటలో నిర్లక్ష్యంగా ఉండవచ్చు. బలులను పరిశుద్ధమైనవి అని ఎంచిన తరువాత, వారు ఇంటికి తెచ్చిన మాంసమును సంతలో కొనుగోలు చేసి

తెచ్చినట్లు సాధారణంగా దానితో వ్యవహరిస్తారు. బలి యొక్క మాంసం దాని పవిత్రతను వారి కుటుంబాలతో పంచుకొన్నప్పుడు కూడా నిలుపుకుంటుంది అని ఈ సూచనలు వివరిస్తున్నాయి. దానిని తినువారు చాలా జాగ్రత్తగా ఉండవలెను.

**వచనములు 4-7.** యాజకుని **అపవిత్రము** చేసే మరియు అందువలన **ప్రతిష్ఠితమైన వాటిలో** పాలుపంచుకొనుటకు అర్హత లేకుండాచేసే పరిస్థితులను యెహోవా అప్పుడు జాబితా చేసెను. ఒకడు **కుష్ఠువాడైతే**, అతడు **స్రావమును** కలిగియుంటే, వాడు ఒక **శవమును** ముడితే, వానికి **స్ఖలితవీర్యం ఉంటే**, లేదా అతడు అపవిత్రమైన ఏ జంతువునైనా లేదా **అపవిత్రమైన** మనుష్యునినైనా ముడితే **(అపవిత్రత కలిగిన దేనినైనా ముడితే)** వాడు అపవిత్రుడుగా ఎంచబడును (22:4, 5).[7]

ఈ కారణాలచేత (లేదా ఏ కారణాలచేతనైనా) యాజకుడు **అపవిత్రపరచబడితే**, మరలా అతడు పవిత్రత పొందుకునేవరకు ప్రతిష్ఠితమైన వాటిలో దేనిని తినకూడదు. పవిత్రుడగుటకు, అతడు **సాయంకాలము వరకు** వేచియుండవలెను, మరియు అప్పుడు **తన దేహమును నీళ్లతో** కడుగుకొనవలెను (22:6). ఈ అవసరతలన్నిటిని నెరవేర్చిన తరువాత, సూర్యుడు అస్తమించునప్పటికీ అతడు పవిత్రముగా పరిగణించబడును. అప్పుడు ఇశ్రాయేలీయుల బలులలోని యాజక భాగములను **తినుటకు** అతడు మరలా అర్హత పొందును. వాస్తవానికి, ఆ బలులను తినుటకు యాజకులకు హక్కు కలదు అని యెహోవా చెప్పెను, ఎందుకనగా అవి **ఆయనకు ఆహారమైయున్నవి.**[8] బలులలోని కొద్ది భాగం యాజకులకు చెందినది మరియు అది వారిచే దహించబడవలెను (22:7).

**వచనము 8.** యాజకునికై ఉంచబడిన పరిశుద్ధ ఆహారమును అతడు ఎప్పుడు తినకూడదు అనుదానినుండి అతడు ఏమేమి **తినకూడదు** అను విషయము వైపు వాక్యభాగం యొక్క దృష్టి మారుతుంది. **కళేబరమునైనను చీల్చ బడినదానినైనను** తినకూడదని యాజకుడు చెప్పబడినాడు, ఎందుకనగా అలా చేయుట ద్వారా అతడు **అపవిత్ర**పరచబడును (17:15, 16 చూడండి). సరిగ్గా వధించబడిన జంతువులను మాత్రమే అతడు దహింపవలెను.

**వచనము 9.** యెహోవా ఇచ్చిన సూచనలను పాటించవలెనని ప్రోత్సహించుటకు ఆయన ప్రబోధనను (ఇతర స్థలములలో ఉన్నట్లు) చేర్చెను. ఆయన అవసరతలను అనుసరించుట కొరకు రెండు కారణాలు ఇయ్యబడెను: (1) వారు అలా చేయకపోతే, వారి అవిధేయత కారణముగా **పాపభారము మోసుకొని** మరియు దేవుని యొక్క **విధిని** వారు అపవిత్రం చేసినందున వారు **మరణిస్తారు**. దేవుని యొక్క విధిని పట్టించుకోకపోవుట లేదా అనుసరించకపోవుట అనునది దేవుని యొక్క నామమును అపవిత్రపరచుటతో సమానముగా కనబడుతుంది. (2) వారు ఆచరిస్తే, వారిని పవిత్రపరచుట ద్వారా - ఆయన పరిశుద్ధుడైనట్లు, వారిని పరిశుద్ధ పరచుట ద్వారా ఇశ్రాయేలీయుల పట్ల దేవుని యొక్క ఉద్దేశమును ఆయన నెరవేర్చును. ఒక పద్ధతిలో మాట్లాడితే, **యెహోవాను నేనే** అని మరలా చెప్పుట ద్వారా ఈ వాగ్దానాలకు దేవుడు తన ఆనవాలును వ్రాతపూర్వముగా ముద్రించెను.

## యాజక కుటుంబమునకు చెందుట (22:10-16)

**[10]అన్యుడు ప్రతిష్ఠితమైనదానిని తినకూడదు, యాజకునియింట నివసించు
అన్యుడేగాని జీతగాడేగాని ప్రతిష్ఠితమైనదానిని తినకూడదు, [11]అయితే యాజకుడు
క్రయధనమిచ్చి కొనినవాడును అతని యింట పుట్టినవాడును అతడు తిను
ఆహారమును తినవచ్చును. [12]యాజకుని కుమార్తె అన్యుని కియ్యబడినయెడల ఆమె
ప్రతిష్ఠితమైన వాటిలో ప్రతిష్ఠార్పణమును తినకూడదు. [13]యాజకుని కుమార్తెలలో
విధవరాలేకాని విడనాడబడినదే కాని సంతానము లేనియెడల ఆమె తన
బాల్యమందువలె తన తండ్రి యింటికి తిరిగి చేరి తన తండ్రి ఆహారమును తినవచ్చును
గాని అన్యుడెవడును దాని తినకూడదు. [14]ఒకడు పొరబాటున ప్రతిష్ఠితమైనదానిని
తినినయెడల వాడు ఆ ప్రతిష్ఠితమైనదానిలో అయిదవవంతు కలిపి దానితో
యాజకునికియ్యవలెను. [15]ఇశ్రాయేలీయులు ప్రతిష్ఠితమైనవాటిని తినుటవలన
అపరాధమును భరింప కుండునట్లు తాము యెహోవాకు ప్రతిష్ఠించు పరిశుద్ధ
ద్రవ్యములను అపవిత్రపరచకూడదు. [16]నేను వాటిని పరి శుద్ధపరచు యెహోవానని
చెప్పుము.**

తదుపరి నియమాల భాగం బలుల యొక్క యాజక భాగాన్ని తినుటకు యాజకులను అనర్హులు చేస్తున్న విషయాల నుండి వాటిని తినుటకు ఆయనతో ఎవరు చేరవచ్చో అనుదానిని చెప్తుంది.

**వచనము 10. ప్రతిష్ఠితమైన వాటి**[ని] తినుటకు ఎవరికి అనుమతి *లేదు* అనుదానిని గూర్చి యెహోవా మొదట పేర్కొనెను. ఈ సాధారణ నియమం ప్రకారం, యాజకుల కొరకు ఉంచబడిన మాంసము **ఏ అన్యుడు** కూడా తినకూడదు. "సామాన్యుడు [layman]" (זָר, *జర్*) అని అనువదించిన హెబ్రీ పదమునకు అక్షరాలా అర్థము "పరదేశి"; ఈ సందర్భములో ఆ పదము **యాజకుడు** కాకుండా ఎవరికైనా వర్తిస్తుంది. ఈ తరగతిలో **అన్యుడు** (యాజకుని సందర్శించువాడు) మరియు **జీతగాడు** (డబ్బు కొరకు యాజకుని ఇంటిలో పనిచేయువాడు) కూడా చేర్చబడతాడు. ఈ ప్రజలు యాజకుని కుటుంబమునకు చెందనివారు గనుక, యెహోవా యొక్క బలిపీఠము నుండి వచ్చిన పరిశుద్ధ ఆహారమును తినుటకు వారికి హక్కు లేదు.

**వచనము 11.** బలుల యొక్క యాజక భాగాన్ని తినుటకు ఎవరు అనుమతి *కలిగియున్నారో* యెహోవా తెలియజేసెను. ప్రాథమికంగా, యాజక కుటుంబానికి చెందిన ఎవరైనా ఆ కుటుంబము కొరకు ఉంచబడిన దానిని తినవచ్చును. **యాజకుడు క్రయధనమిచ్చి కొనువాడును**[9], ఆ కుటుంబములో **జన్మించిన**వానివలె తన కుటుంబములో భాగముగా పరిగణించబడును. ఈ రెండు గుంపులలో ఎవరైనా **తన ఆహారములో**, అనగా బలులలోని యాజకుని భాగంలో పాలుపొందవచ్చును.

**వచనములు 12, 13.** సూచనలు తరువాత ఒక ప్రత్యేక సందర్భమును కూడా తెలుపుతున్నాయి: **యాజకుని కుమార్తె**. ఒక యాజకుని కుమారుడు పుట్టుకతో యాజకుడు అగును మరియు జీవితాంతం ఒక యాజకునిగా ఉండవచ్చును. అతనికి **ప్రతిష్ఠితమైనవి** వడ్డించునప్పుడు తినుటకు అర్హత ఉందా లేదా అనే ప్రశ్న ఎప్పటికి

లేదు. యాజకుని కుమార్తెకు వ్యత్యాసము ఉన్నది. ఆమె యాజకుని కుటుంబములో జన్మించినది, కానీ ఆమె **వివాహం** చేసుకొన్నప్పుడు ఏమి సంభవిస్తుంది? యాజక భాగములను తినుటకు ఆమె ఇంకను అనుమతి కలిగియుంటుందా?

వివిధ పరిస్థితులను పరిశీలిస్తూ, ఈ నియమాలు ఈ ప్రశ్నకు ఈ క్రింది విధముగా జవాబిస్తాయి: (1) వివాహము చేసుకోకుండా ఉన్నంత కాలము, **తన యొక్క తండ్రి ఇంటిలో** ఉంటే, యాజకుని కుమార్తె యాజకుని కుటుంబము యొక్క భాగమవుతుంది మరియు ఆమె బలిచ్చిన ఆహారములను తినవచ్చును. (2) ఆమె ఒక **అన్యుని** (యాజకుడు కానివానిని) వివాహము చేసుకొనినట్లైతే,[10] ఆమె యాజక కుటుంబము కానివారితో భాగమవుతుంది మరియు ఆమె ఎన్నటికి యాజక భాగమును తినుటకు అనుమతి పొందదు.[11] (3) ఆమె తరువాత **విధవరాలైతే** లేదా **విడనాడబడితే** మరియు **పిల్లలు లేకపోతే**[12] ఆమె తల్లిదండ్రులతో నివసించుటకు ఇంటికి తిరిగి రావచ్చును. ఆ సందర్భములో ఆమె మరలా ప్రతిష్ఠితమైనవాటిని తినవచ్చును ఎందుకనగా ఆమె, వాస్తవానికి యాజక కుటుంబములో తిరిగి చేరినది.

**వచనము 14.** ఈ నియమాలను అనుసరించపోవుట వలన వచ్చు శిక్ష ఇక్కడ ఇవ్వబడినది. ఒకడు **(ఒక మనుష్యుడు)** అలా చేయుటకు అర్హత లేనివాడు **పొరబాటున** యాజకులకు దయచేయబడిన ప్రతిష్ఠితమైన వాటిని తినిన యెడల, అతడు తినిన దానితో సమానముగా ఉన్నదానిని తిరిగి ఇచ్చుట ద్వారా అతడు తన తప్పుడు సరిదిద్దుకోవలెను. మరియు, తన తప్పుకు 20 శాతం చేర్చి **(ఐదవవంతు)** కలిపి ఇయ్యవలెను. యాజకుని కుటుంబమునకు చెందనివాడు యాజకుని భాగమును *ఉద్దేశపూర్వకముగా* తినిన యెడల ఏమి చేయవలెను అనుదానిని గూర్చి వాక్యభాగము పేర్కొనలేదు; స్పష్టముగా, అతడు చేసిన పాపమునకు దోషిగా ఉంటాడు, అలాంటి ఒక పాపమూ చేయుటకు పాల్పడినందుకు అతనికి శిక్ష విధించబడుతుంది.

**వచనములు 15, 16.** 22:1-14లో ఉన్న సందేశము ఒక ప్రభోదనతో ముగించబడుతుంది: **యెహోవాకు ప్రతిష్ఠించు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ ద్రవ్యములను వారు అపవిత్రపరచకూడదు.** "వారు" అను సర్వనామము బలులను అర్పించే యాజకులను సూచిస్తుంది. బలులను గూర్చిన సూచనలను అనుసరించుటలో యాజకుడు విఫలమైతే, వారు ఆ బలులను - వాటిని పరిశుద్ధంగా పరిగణించకుండా, "పరిశుద్ధ ద్రవ్యములతో జాగ్రత్తగా లేకుండా" వాటిని "అపవిత్రపరచినట్లే" (22:2). **వారు ప్రతిష్ఠితమైనవి తినుట వలన వచ్చు** ఈ తప్పు **వారు అపరాధము భరించేలా చేయును.**

16వ వచనములో విషయము స్పష్టముగా ఉన్నప్పటికీ, కొద్ది కష్టపూరితమైన భాషనూ కలిగియుంది: యాజకులు వారి యొక్క పని చేయుటలో విఫలమైతే, దానినుండి వచ్చిన అపరాధమునకు శిక్ష భరించవలెను. పదబంధం యొక్క ప్రత్యామ్నాయ పఠనం NRSV లో కనుగొనబడింది: "వారు అపరాధమును భరించేలా చేయుట అనునది అపరాధ పరిహారార్థబలి కోరుటయే." అదేవిధంగా, NIVలో అనువాదం ఇలా ఉంది: "చెల్లింపును కోరుతూ వారిపైకి అపరాధమును తెచ్చుట."[13] ఈ సందర్భములో "వారు" అను సర్వనామము యాజకులకు ఉంచబడిన బలి యొక్క

ఆహారమును తినే వేరేవారికి ఇది వర్తిస్తుంది. యాజకుని యొక్క నిర్లక్ష్యం ద్వారా వారు అలా చేస్తే, అపరాధులైన పార్టీలు "[వారి] అపరాధమును భరించును"; కానీ యాజకుడు కూడా తప్పుగానే పరిగణించబడును. అందువలన, అలాంటి సన్నివేశం సంభవించకుండులాగున యాజకులు ప్రబోధించబడినారు.

దేవుడు చెప్పినట్లు, **నేను వాటిని పరిశుద్ధపరచు యెహోవాను** అని చెప్పుట ద్వారా ఈ ఆదేశాలకు విధేయతను ప్రోత్సహించడానికి మరో కారణం ఇవ్వబడింది. "వాటిని" అను సర్వనామము ఎవరికి సూచించబడినది? "వాటిని" అనునది యాజకులకు ఇయ్యబడిన బలియాగం యొక్క భాగముగా, లేదా యాజకులను, లేదా బలులను అర్పించిన ప్రజలను సూచిస్తున్నదని Timothy M. Willis పేర్కొన్నారు. ఏ సందర్భములోనైనా, వాక్యభాగం దేనిని సూచిస్తున్నదంటే, యాజకులు, తమ నిర్లక్ష్యం ద్వారా, "యెహోవా యొక్క పరిశుద్ధపరచే పనిని అణగదొక్కవచ్చు" అని అతడు చెప్పెను. అదనముగా, అతడు ఈ నిబంధనను గూర్చి ఇలా చెప్పాడు, "ప్రజలు వారి యొక్క స్వంత పనుల ద్వారా . . . వారిని పవిత్రపరచకుండునట్లు, వారిని పవిత్రపరచేది యెహోవాయే."[14]

## బలులు అర్పించుటకు అవసరమైనది:నిర్దోషము కలిగిన జంతువులు (22:17-25)

**[17]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను [18]నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇశ్రాయేలీయులందరితోను ఇట్లు చెప్పుము - ఇశ్రాయేలీ యుల యింటివారిలోనేగాని ఇశ్రాయేలీయులలో నివసించు పరదేశులలోనేగాని యెవడు యెహోవాకు దహన బలిగా స్వేచ్ఛార్పణములనైనను మ్రొక్కు బళ్లనైనను అర్పించునో**
**[19]వాడు అంగీకరింపబడినట్లు, గోవులలోనుండియైనను గొఱ్ఱమేకలలో నుండియైనను దోషములేని మగదానిని అర్పింపవలెను. [20]దేనికి కళంకముండునో దానిని అర్పింప కూడదు; అది మీ పక్షముగా అంగీకరింపబడదు. [21]ఒకడు మ్రొక్కుబడిని చెల్లించుటకేగాని స్వేచ్ఛార్పణము అర్పించుటకేగాని సమాధానబలిరూపముగా గోవునైనను గొఱ్ఱనైనను మేకనైనను యెహోవాకు తెచ్చినప్పుడు అది అంగీకరింపబడునట్లు దోషము లేనిదైయుండవలెను; దానిలో కళంకమేదియు నుండకూడదు. [22]గ్రుడ్డిదేమి కుంటిదేమి కొరతగలదేమి గడ్డగలదేమి గజ్జిరోగముగలదేమి చిరుగుడుగలదేమి అట్టివాటిని యెహోవాకు అర్పింపకూడదు; వాటిలో దేనిని బలిపీఠముమీద యెహోవాకు హోమము చేయకూడదు. [23]కురూపియైన కోడెనైనను గొఱ్ఱ మేకల మందలోని దానినైనను స్వేచ్ఛార్పణముగా అర్పింప వచ్చును గాని అది మ్రొక్కుబడిగా అంగీకరింపబడదు. [24]వృత్తులు నలిపిన దానినేగాని విరిగినదానినేగాని చితికినదానినేగాని కోయబడినదానినేగాని యెహోవాకు అర్పింపకూడదు; మీ దేశములో అట్టికార్యము చేయ కూడదు; [25]పరదేశి చేతినుండి అట్టివాటిలో దేనిని తీసికొని మీ దేవునికి ఆహారముగా అర్పింపకూడదు; అవి లోపము గలవి, వాటికి కళంకములుండును, అవి మీ పక్షముగా అంగీకరింపబడవని చెప్పుము.**

ఎవరు బలులను తినవచ్చో (తినకూడదో) అను విషయమును గూర్చి చర్చిస్తూ ఇశ్రాయేలీయులు బలులు అర్పించుటకు ఏమి తేవలేనో అనుదానిని గూర్చి యెహోవా చెప్పెను.

**వచనములు 17-19.** ఈ నియమములను ఇశ్రాయేలీయులు అందరు అర్థము చేసుకొనవలెను, ఎందుకనగా బలిపీఠంపై బలులు అర్పించుటకు బలులను తెచ్చేది సామాన్య ప్రజలే. అందువలన, **యెహోవా** ఈ వచనాలలో చెప్పిన ప్రేక్షకులను విస్తరించి మాట్లాడెను. ఆయన సందేశము **అహరోనుకు** మరియు **అతని కుమారులకు** మాత్రమే ఉద్దేశింపబడినది కాదు గాని, **ఇశ్రాయేలీయులందరకి** ఉద్దేశించబడినది. ఏదేమైనా, ఈ ఆదేశాలు యాజకులకు ప్రత్యేకంగా ముఖ్యమైనవి; ఎందుకనగా పరిశుద్ధ బలిపీఠంపై అర్పించబడిన ఏదైనా సరే దేవునికి ఇష్టమైనదిగా ఉండాలని చూచుకునే బాధ్యత యాజకులదే. ఈ విభాగంలో ఉన్న నియమాలను అమలు చేసినది యాజకులే.

సాధారణ సూత్రమును చెప్పుట ద్వారా యెహోవా ప్రారంభించెను: ఒక ఇశ్రాయేలీయుడు లేదా అక్కడ నివసిస్తున్న పరదేశి[15] యెహోవా యొద్దకు బలి అర్పించుటకు ఏదైనా తెచ్చిన యెడల అది **గోవులలోనుండి యైనను గొఱ్ఱమేకలలో నుండియైనను దోషములేని మగదానిని అర్పింప వలెను.** బలిపీఠంపై అర్పించబడేది ఏదైనా ఇలానే ఉండవలెను[16] ఆ అర్పణ **మ్రొక్కుబడియే** కావచ్చు లేదా **స్వేచ్ఛార్పణయే** కావచ్చు[17].

**వచనములు 20, 21.** అప్పుడే అందించబడిన సూత్రమును నొక్కి చెప్పుటకు, అర్పించేదానికి దేనికైనా **కళంకముంటే** అది అంగీకరించబడదు అని యెహోవా ధృఢంగా చెప్పెను. అప్పుడు ఆయన నియమమును మరలా చెప్పెను: ఒకడు **గోవునైనను గొఱ్ఱనైనను మేకనైనను సమాధానబ**లిగా అర్పించిన యెడల, ఆయన ద్వారా అది **అంగీకరించుబడునట్లు** దానిలో కళంకమేదియు (అనగా పరిపూర్ణముగా లేదా సంపూర్ణముగా) ఉండకూడదు. సమాధానబలి మ్రొక్కుబడిని చెల్లించుటకేగాని **స్వేచ్ఛార్పణము** చెల్లించుటకే గాని అయిన యెడల ఇది చేయవలెను. **మ్రొక్కుబడి చెల్లించుట** అను వాక్యము "ప్రత్యేక మ్రొక్కుబడి అర్పణ చేయుట" అని కూడా అనువదించవచ్చు.

**వచనములు 22-24.** సాధారణ సూత్రము చెప్పిన తరువాత, యెహోవాకు బలిగా అర్పించే జంతువులకు అనర్హత కలిగించే వివిధ లోపాల యొక్క ఉదాహరణలను ఇచ్చుట ధర్మశాస్త్రం ప్రారంభించినది. ఎనిమిది లోపాలు లేదా కళంకములు జాబితా చేయబడినవి:[18] **గ్రుడ్డిది, కుంటిది, కొరతగలది గడ్డగలది గజ్జిరోగముగలది చిరుగుడుగలది, మరియు విత్తులు నులిపినది విరిగినది చితికినది కోయబడినది.**[19] ఒక జంతువుకు ఇలాంటి లోపములు ఉంటే, **వాటిలో దేనిని బలిపీఠముమీద యెహోవాకు హోమము చేయకూడదు** (22:22). **అది మ్రొక్కుబడిగా అంగీకరింప బడదు** (22:23), మరియు **మీ దేశములో** (22:24) - అనగా ఇశ్రాయేలీయులు ప్రయాణిస్తున్న దేశములో, వాగ్దాన దేశములో బలిగా అలాంటిదానిని అర్పించకూడదు.

కళంకము కలిగిన జంతువు ఎన్నడూ అర్పణగా అర్పింపకూడదు అను నియమమునకు మినహాయింపుగా ఏమి కనిపిస్తుంది అనునది 23వ వచనం తెలుపుతుంది. ఆరాధికుడు మ్రొక్కుకొనిన దానికి సంబంధించి అర్పణకు అనగా

మ్రొక్కుబడిగా "కురూపియైన కోడెనైనను గొఱ్ఱ మేకల మందలోని"దానినైనను అర్పించకూడదు. అయితే, అది **స్వేచ్ఛార్పణముగా** అంగీకరింపబడుతుంది. జంతువు యొక్క ఒక విధమైన పుట్టుకతో వచ్చే లోపాలు అనగా కురూపి లేదా ఎదుగుదల తక్కువున్న జంతువులను గూర్చి మరియు ఈ వాక్యభాగంలో చెప్పబడిన లోపాలు కలిగిన జంతువులను గూర్చి ఈ వచనము చర్చిస్తున్నది. ఏదేమైనా, స్వేచ్ఛార్పణముల కన్నా మ్రొక్కుబడులకు యెహోవా అధిక ప్రామాణికతను కలిగియున్నాడని ధర్మశాస్త్రం సూచిస్తున్నది.

మందిరములో పని చేయకుండా యాజకుని అనర్హుని చేసే వాటితో, 21:18-20లో చెప్పబడిన లోపాలు సమాంతరముగా ఉన్నాయి. సందేశము ఏమనగా ఆయన బలిపీఠంపై అసంపూర్ణ యాజక బలులు మరియు అసంపూర్ణ జంతువులు దేవునికి అవసరంలేదు. ఆయనను సేవించువారు నిర్దోషులైయుండి నిర్దోషమైన జంతువులను బలిగా అర్పించాలని దేవుని యొక్క పరిశుద్ధత కోరుతుంది.

**వచనము 25. మీ దేవునికి ఆహారముగా** బలిపీఠంపై అర్పించుటకు **పరదేశి** యొద్ద నుండి దోషము కలిగిన జంతువులను కొనవద్దను ఇశ్రాయేలీయులకు ఉన్న హెచ్చరికతో ఈ భాగం ముగుస్తుంది. కారణమేమనగా, మచ్చలు ఉన్న జంతువులు పాడైపోయినవి, మరియు అవి యెహోవాకు అర్పనగా **అంగీకరించబడవు.** ఇశ్రాయేలీయులు దేవునికి అర్పించే "ఆహారము" అత్యధిక నాణ్యత కలిగియుండవలెను; దాని మూలమేదైనా సరే, కళంకము కలిగినది ఏదైనా అంగీకరించబడదు.

## బలులకు సంబంధించి అదనపు అవసరతలు (22:26-30)

యాజకులచే చేయబడిన బలులకు సంబంధించి యాజకులకు మరియు ప్రజలకు ఉన్న సూచనలను రెండు భాగములైన నియమములు ముగిస్తున్నాయి.

### చిన్న జంతువులను అర్పించుటకు సంబంధించిన నిషేధాలు (22:26-28)

**26 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 27 దూడయేగాని, గొఱ్ఱపిల్లయేగాని, మేకపిల్లయేగాని, పుట్టినప్పుడు అది యేడు దినములు దాని తల్లితో నుండ వలెను. ఎనిమిదవనాడు మొదలుకొని అది యెహోవాకు హోమముగా అంగీకరింప తగును. 28 అయితే అది ఆవైనను గొఱ్ఱ మేకలలోనిదైనను మీరు దానిని దానిపిల్లను ఒక్క నాడే వధింపకూడదు.**

**వచనములు 26-28.** దానిని చెప్పిన తరువాత క్రింది ఉన్న మాటలు **యెహోవా** యొద్ద నుండి వచ్చినవి (22:26), ఒక జంతువు **బలిగా అంగీకరించబడాలి** అంటే దానికి కనీసం ఎనిమిది రోజుల వయస్సు ఉండాలి అని శాసనం నియమిస్తుంది. అనగా అది **ఏడు దినములు దాని తల్లితో** [అక్షరాలా, "క్రింద"] **ఉండవలెను** (22:27; నిర్గమ. 22:30 చూడండి). అటు తరువాత, అది **యెహోవాకు హోమముగా అంగీకరింప**

**తగును**. 28వ వచనములో ఇంకొక నిషేదం ఉన్నది: అదే **దినమున** దాని పిల్లను మరియు దాని తల్లిని వధింపకూడదు.

ఈ శాసనాలు సూటైనవి మరియు సులభంగా అర్థమయ్యేవి. అయితే, అవి ఎందుకు ఇయ్యబడినవి అనునది ప్రశ్నగా ఉన్నది. వివిధ వ్యాఖ్యానాలు సాధ్యమే. Martin Noth సూచన ప్రకారము,

> విదేశీ సంప్రదాయాల్లో సాధారణముగా ఉన్న జంతువును మరియు దాని పిల్లను ఒకే దినము బలి అర్పించుట అనే ఆచారం ఈ నియమం [27వ వచనంలో] లేదా 28వ వచనములో ఇయ్యబడిన నిర్దేశమే నివారించియుండవచ్చును. ఇశ్రాయేలు చుట్టుప్రక్కల ఉన్న సామూహిక ప్రపంచంలోని సంతానోత్పత్తి సందర్భాలలో ఇది వీటో యొక్క ప్రశ్న కావచ్చు.[20]

"పిల్ల జంతువు మానవీయ ప్రయోజనాల కొరకు జీవిస్తుంది అని నిర్ధారించుటకు" చిన్న జంతువును బలి అర్పించుటకు ఎదురే ఉన్న నియమం అనునది అవసరమైనది అని Allen P. Ross చెప్పారు. తల్లిని అర్పించిన అదే దినము పిల్లను కూడా బలి ఇచ్చుటకు వ్యతిరేకముగా ఉన్న నియమము "దేవుని యొక్క సృష్టిని నాశనం చేయుటకు నడిపింపబడే గొర్రెలమందలు లేదా పశువుల మందలలోని" క్షీణతలను నివారించుటకు బహుశా ఉద్దేశించబడియుండవచ్చు.[21]

## కృతజ్ఞతాబలిలోనిది తినుటకు సంబంధించిన నియమము (22:29, 30)

**[29]మీరు కృతజ్ఞతాబలియగు పశువును వధించినప్పుడు అది మీకొరకు అంగీకరింపబడునట్లుగా దానిని అర్పింపవలెను. [30]ఆనాడే దాని తినివేయవలెను; మరునాటి వరకు దానిలో కొంచెమైనను మిగిలింపకూడదు; నేను యెహోవాను.**

**వచనములు 29, 30.** ఈ అధ్యాయములో బలులను గూర్చి చెప్పబడిన మాటలలో చివరిది **కృతజ్ఞతాబలి**కి సంబంధించినది. అలాంటి బలి **యెహోవాకు అంగీకారమగునట్లు** చేయవలెనని ముందుగా నియమం ఇశ్రాయేలీయులను ప్రభోదించినది. మరో మాటలో చెప్పాలంటే, ఈ బలులకు సంబంధించి అప్పటికే ఇయ్యబడిన సూచలను ప్రజలు అనుసరింపవలెను. వారు అలా చేస్తే, దేవుడు వారి బలులను అంగీకరించును మరియు బలి అర్పించిన మనుష్యులను అంగీకరించును.

అప్పుడు యెహోవా 7:15లో ఇయ్యబడిన నియమమును మరలా చెప్పెను: ప్రజలు తినవలసిన బలి యొక్క భాగము దానిని అర్పించిన **ఆనాడే దాని తినివేయవలెను.** ఆ బలిలోనిది ఏదైనా సరే మరుసటి దినమున **ఉదయము** వరకు ఉంచకూడదు. అలంకారముగా మాట్లాడితే, **యెహోవాను నేనే** అని చెప్పుట ద్వారా దేవుడు తన ఆనవాలను నియమముపై వ్రాతపూర్వకముగా ముద్రించెను. ఈ ఒక్క నియమమును మాత్రమే కాదు గాని 21వ అధ్యాయములో (లేదా అంతకు ముందు) మరియు ఇక్కడ ప్రారంభమైన నియమాల సమితిని ముగించుటకు ఆయన తన అంగీకారం యొక్క ఈ సంకేతమును కొరకు ఉద్దేశించియుండవచ్చు.

## ముగింపు (22:31-33)

**[31]మీరు నా ఆజ్ఞలననుసరించి వాటి ప్రకారము నడుచుకొనవలెను; నేను యెహోవాను. [32]నా పరిశుద్ధనామమును అపవిత్రపరచకూడదు, నేను ఇశ్రాయేలీయులలో నన్ను పరిశుద్ధునిగా చేసికొందును; [33]నేను మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను. నేను మీకు దేవుడనై యుండునట్లు ఐగుప్తుదేశ ములోనుండి మిమ్మును రప్పించిన యెహోవానని చెప్పుము.**

22వ అధ్యాయము, మరియు 21:1తో ప్రారంభమైన విభాగము, ఒక ప్రబోధనముతో ముగుస్తుంది.

**వచనములు 31-33.** ఈ చివరి ప్రబోధనము, ఇతరులతో కలసి (18:1-5, 24-30; 19:37; 20:7, 8, 22-26), 18వ అధ్యాయము నుండి 22వ అధ్యాయములు "ఒకే నేపథ్య అంశమును" కలిగి ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఈ అంశము "ఇశ్రాయేలీయులు అందరికి, యాజకులు మరియు లౌకిక ప్రజలకు ఒకే విధముగా, జీవితము యొక్క ప్రతి రంగములోనూ - ఆచార, నైతిక, సామాజిక మరియు నీతిలో పరిశుద్ధముగా ఉండుట ద్వారా దేవుని రూపాన్ని [ప్రతిబింబించుట]"[22] అని ఇవ్వబడిన ఆజ్ఞ చుట్టూ తిరుగులాడుతుంది. దేవుని ప్రజలు ఏమి చేయాలనేది, మరియు *ఎందుకు* చేయాలనేది ఈ ఉపదేశము స్పష్టము చేసింది.

వారు ఏం చెయ్యాలి? దేశము [దేవుని యొక్క] **ఆజ్ఞలను అనుసరించవలెను** (22:31). ఈ అధ్యాయములో ఉన్న నియమాలన్నీ మరియు వాటికి ముందున్నవి ఏదో సూచనల యొక్క జాబితా కాదు, కానీ ఆజ్ఞలు. ప్రజలు వాటిని విని దేవుడు చెప్పినట్లు నడుచుకొనవలెను.

దీనిని వారు ఎందుకు చెయ్యాలి? (1) **యెహోవాయే** దేవుడు గనుక ఇశ్రాయేలీయులు దీనిని చెయ్యాలి (22:31). ఆయన ప్రజలకు ఆజ్ఞాపించే హక్కు ఆయనకు ఉంది. ఆయన ఇశ్రాయేలీయులకు ఒక ఆజ్ఞ ఇచ్చినప్పుడు, దానికి విధేయత చూపే బాధ్యత వారికి ఉంటుంది. (2) ఆయన యొక్క పరిశుద్ధతను బట్టి వారు దేవుని యొక్క ఆజ్ఞలను అనుసరించాలి. **పరిశుద్ధపరచబడాలి** అనునది దేవుని యొక్క ఉద్దేశ్యము - ఒక పరిశుద్ధమైన దేవునిగా గుర్తించబడాలి. దేవుని ఆజ్ఞలను పాటించకుండుట అనునది ఆయన యొక్క పరిశుద్ధ నామమును అపవిత్రపరచడం, అలా జరగకూడదు (22:32). (3) ఇశ్రాయేలీయులు దేవునికి విధేయత చూపించాలి ఎందుకంటే తన ప్రజలు పరిశుద్ధముగా ఉండాలని ఆయన కోరుకున్నాడు. ఆయన **ఐగుప్తు దేశము** నుండి **ఇశ్రాయేలీయులను** విడిపించి మరియు వారితో ఒక నిబంధన చేసుకున్నాడు (22:32, 33). ఆయనకు విధేయత చూపించుట అనునది నిబంధనలో వారి యొక్క భాగము, అది ఇచ్చిన సమయంలో వారి సంతోషముగా మరియు స్వచ్ఛందముగా స్వీకరించవలసిన ఒక బాధ్యత (నిర్గమ. 19). ఆ నిబంధన ప్రకారము, దేవుడు తన ప్రజలను పరిశుద్ధ జనముగా చేస్తాడు.[23] ఇప్పుడు ఇది చాలా ప్రాముఖ్యము, ఒకవేళ దేవుడు ఇశ్రాయేలీయులను ఒక పరిశుద్ధ జనాంగముగా చేయుట అను లక్ష్యాన్ని పూర్తి చేయాలంటే, యెహోవా ఆజ్ఞాపించిన సకలము

చేయుదుము అను వారి ప్రతిజ్ఞను వారు పాటించాలి.

## అన్వయము

### యాజకుల కొరకు ఉంచబడిన సౌకర్యములు (అధ్యా. 22)

"ప్రతిష్ఠిత బహుమానమును," ఇశ్రాయేలీయులు యెహోవాకు తెచ్చిన అర్పణలలో యాజకుని భాగం అయిన ఆహారము తినే హక్కు యాజకులు మరియు తన కుటుంబము వారు మాత్రమే కలిగియున్నారని లేవీయకాండము 22 స్పష్టం చేస్తుంది. క్రొత్తనిబంధన కాలములో, క్రైస్తవులందరూ యాజకులే (1 పేతురు 2:5, 9). యాజకులుగా, ఇతరులకు నిరాకరించబడిన కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయి. "యాజకుడు" అను పదము ఇలా సూచిస్తుంది, మనకు దేవునికి ప్రాప్తిలభించే ఆధిక్యత ఉన్నది (ప్రధాన యాజకుడు మరియు దేవునికి మనిషికి మధ్య మధ్యవర్తియైన, యేసుక్రీస్తు ద్వారా). తండ్రికి ఆత్మీయ బలులు అర్పించే హక్కు మరియు బాధ్యత మనకు కూడా ఉన్నది (రోమా. 12:1, 2; హెబ్రీ. 13:15, 16).

బలి అర్పణలను తినుటకు ఉన్న యాజకుని హక్కు క్రైస్తవ యుగంలో ఎలా సమాంతరము చేయవచ్చును? బహుశా బలి అర్పణలోనిది తినుట అనునది ఇప్పుడు పరిపూర్ణ బలియైన, క్రీస్తు శరీరంలో పాలుపంచుకోవడం వంటిది. క్రీస్తు శిష్యులుగా, మనం ఆయనకు దగ్గరగా వచ్చునప్పుడు - ఆయన వాక్యములో మరియు ఆయన మార్గంలో మనలను మనం ఉంచుకొనుట, ఆయన స్వభావమును మనం ధరించుకొనుట, ఆయన చిత్తానికి మనలను మనం అప్పగించుకొనుట, మనకు ఉన్న సమస్తముతో ఆయనను ప్రేమించుట ద్వారా - ఆయన దయచేసే జీవజలములను మనం త్రాగుచున్నాము (యోహాను 4:10) మరియు ఆయనలో ఉన్న జీవాహారమును తింటున్నాము (యోహాను 6:35). పూర్వపు యాజకులవలె, మనకు బదులుగా అర్పించబడిన బలిలో మనం పాల్గొంటున్నాము.

బహుశా ఇప్పుడు మనం అలా చెప్పవచ్చును, అప్పుడైతే, "యాజకుల"కు (క్రైస్తవులు) మాత్రమే ఈ హక్కు కలదు. క్రీస్తును గూర్చి నేర్చుకొనుట ద్వారా, క్రీస్తును గూర్చి తెలుసుకొనుట ద్వారా, మరియు క్రీస్తును ప్రోత్సహించుట ద్వారా ఒకడు ప్రయోజనం పొందవచ్చును. అయితే, క్రీస్తుతో పూర్తిగా ఐక్యమౌతున్న దీవెన అనుభవిస్తూ, ఒకడు క్రైస్తవుడు అయ్యేంత వరకు నిజముగా ఎవరూ క్రీస్తు యొక్క "మాంసమును తినలేరు" మరియు "రక్తమును త్రాగలేరు" (యోహాను 6:53-56).

నేటికి కొన్ని హక్కులు "యాజకులకు" ప్రత్యేకముగా ఉంచబడినాయి. శుభవార్త ఏమిటంటే యాజకులుగా అగుటకు యాజకుని కుటుంబములో జన్మించాల్సిన అవసరం లేదు. మనం చేయవలసినదంతా ఏమనగా విశ్వాసము మరియు విధేయత ద్వారా మనం దేవుని యొక్క కుటుంబములో జన్మించాలి (యోహాను 3:3, 5). ఆయన కుటుంబములో చేరుటకు అందరికి ఆహ్వానం ఉంది.

సూచనలు

[1]ఉదాహరణకు, లేవీయకాండము 6 మరియు 7 చూడండి. Clyde M. Woods మరియు Justin M. Rogers ప్రకారము "[సంఖ్యాకాండము] 18:8-20 యాజకుని భాగాల యొక్క సారాంశాన్ని స్పష్టంగా తెలుపుతుంది" (Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 2006], 132). [2]ఉదాహరణకు, ఇతర అనువాదాలలో "జాగ్రత్తగా వ్యవహరించుడి" (NRSV); "మీ నిర్వాహణలో సూక్ష్మంగా ఉండుడి" (REB); "గౌరవముతో వ్యవహరించుడి" (NIV) అని కలవు. [3]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 618. Harris cited William L. Holladay, *A Concise Hebrew and Aramaic Lexicon of the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 232. [4]"సమీపించుటకు" బదులు ఇతర అనువాదాలు "పరిశుద్ధ అర్పణల దగ్గరకు వస్తుంది" (NIV); "పరిశుద్ధ వస్తువుల దగ్గరకు వెళ్ళును" (NKJV); మరియు "పరిశుద్ధ వస్తువుల సమీపమునకు వచ్చును" (NRSV) అని కలిగియున్నాయి. [5]దేవుని సన్నిధి నుండి "కొట్టివేయబడును" అనునది "దైవిక మూలం యొక్క శిక్ష" అని W. H. Bellinger, Jr., చెప్పారు. మరియొక విధంగా చెప్పాలంటే, ఒకడు దేవునినుండి "కొట్టివేయబడినయెడల" దేవుడే శిక్షను నియమించును. (W. H. Bellinger, Jr., *Leviticus, Numbers*, New International Biblical Commentary [Peabody, Mass.: Hendrickson Publishers, 2001], 131.) [6]యెహోవా యాజకులను గూర్చి మాట్లాడుచున్నాడని 22:4 యొక్క మొదటి భాగం సూచిస్తున్నది. ఆ క్రిందకు ఉన్న వచనాలలో "మనుష్యుడు" అను పదమును ఉపయోగించినప్పుడు, చదువరి "ఒక యాజకుడైన వ్యక్తి" అని అర్థం చేసుకోవచ్చు. [7]బహుశా, ఈ వచనాలలో జాబితా చేయబడిన ప్రత్యేక సందర్భాలు ప్రతినిధిగా ఉద్దేశించబడ్డాయి. ఇక్కడ విషయమేమనగా ఒక వ్యక్తిని అపవిత్రపరచు ఏదైనా సరే అతడు మరలా పవిత్రపరచబడే వరకు యాజకుని "పరిశుద్ధ అర్పణలు" తినుట నుండి అనర్హుని చేస్తుంది. అపవిత్రతను గూర్చి, లేవీయకాండము 11-15 చూడండి. [8]22:7లో, "వాని ఆహారము" అనగా అక్షరాలా "వాని రొట్టె" అని అర్థము. "రొట్టెకు" హెబ్రీ పదము לֶחֶם (*లెచెమ్*). [9]ఈ వాక్యభాగంలో "దాసుడు" అనుదానికి అక్షరాలా "ఆత్మ" (נֶפֶשׁ, నెపేష్) అని అర్థము. KJVలో "ఆత్మ" అని ఉంది మరియు NKJVలో వ్యక్తి అని అనువదిస్తుంది. [10]ఆమె ఒక యాజకుని వివాహము చేసుకొనినట్లైతే, ఆమె తన కుటుంబములో భాగమవుతుంది మరియు పవిత్ర అర్పణలను ఆమె తినవచ్చును. అయితే, ఆమె ఒక యాజకుని వివాహము చేసుకొనినట్లైతే, యాజకులందరికీ బంధువైన వానిని ఆమె పెండ్లి చేసుకుంటుంది (మరియు వారి కుమార్తెలు) అహరోను సంతతివారగుదురు.

[11]"బహుమతుల యొక్క అర్పణను ఆమె తినకూడదు" అని లేఖనభాగము చెప్పుచున్నది. "అర్పణ" (תְּרוּמָה, *తెరుమాహ్*) అనగా అక్షరాలా "ఒక విధమైన విధి" అని అర్థము. అర్పణ యొక్క "అధికంగా" ఉంచబడిన భాగం యాజకుని భాగం. [12]ఆమె విధవరాలేకాని విడనాడబడినదేకాని అయ్యుండి పిల్లలుండినయెడల, ఆమె పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంటుంది. పిల్లలు ఆమె భర్త యొక్క కుటుంబానికి మరియు "లౌకికుల" కుటుంబానికి చెందినవారవుతారు మరియు అందువలన యాజకులు మరియు వారి కుటుంబాలకు ప్రత్యేకముగా ఉంచబడిన ఆహారాన్ని తినుటకు అనుమతించబడరు. [13]"ఇశ్రాయేలు ప్రజలచే తేబడిన అర్పణలు తేలికగా తీసుకొనవద్దు. ప్రతిష్ఠితమైన ఆహారాన్ని తినుటవలన వాటిని అపరాధము చేయవద్దు. "నేను వాటిని పరిశుద్ధపరచు యెహోవాను "అని జ్ఞాపకముంచుకొనుము అని నేను మిమ్మును హెచ్చరిస్తున్నాను," అని CEV 22:15, 16ను సూచిస్తుంది [14]Timothy M. Willis, *Leviticus*, Abingdon Old Testament Commentaries

(Nashville: Abingdon Press, 2009), 186. [15]"పరదేశులు," లేదా ఇశ్రాయేలీయులు కానివారు ఇశ్రాయేలీయుల మధ్యలో నివసింపవచ్చును. వారు నివసించి నట్లైతే, ఇశ్రాయేలుకు కట్టుబడి యుండుటకు మరియు నియమాలను అనుసరించుటకు వారు బాధ్యత వహించాలి. ఇశ్రాయేలీయుల మత కార్యకలాపాల్లో కూడా వారు పాల్గొనవచ్చును. ఉదాహరణకు, అర్పణలు అర్పించుట ద్వారా. మరలా, వారు అర్పించినట్లితే, వారు ఇశ్రాయేలీయులు పాటించే అదే నియమాలను పాటించాలి. అక్కడ "నివసిస్తున్న పరదేశులు" ప్రవిష్టులు వలె అవ్వరు. ఒకడు ప్రవిష్టి అయిన యెడల, ఆమె లేదా అతడు ఇకపై పరదేశిగా పరిగణించబడరు, గాని ఇశ్రాయేలు వారిలాగానే పరిగణించబడతారు. [16]స్పష్టముగా, పక్షులలో - ఉదాహరణకు - ఇతర విధములైన అర్పణలు 22:17-25లో ఉన్న నిబంధనలను అనుసరించి లేవు. [17]ఈ వాక్యభాగంలో పరిగణించబడేవి మూడు విధములైన "సమాధానబలులు" (22:21) అని వాక్యభాగము స్పష్టముగా తెలియజేస్తున్నది: కృతజ్ఞతార్పణలు, మ్రొక్కుబడులు, స్వేచ్ఛార్పణలు. ప్రాముఖ్యంగా ఈ అర్పణల నుండియే యాజకులు తమ అర్పణల భాగములను పొందుకుంటారు; మరియు ఈ అర్పణల నుండి వచ్చు సహాయం అనునది యాజకులు వారి పనికొరకు పొందుకునే పరిహారం యొక్క ముఖ్యమైన భాగము. వేరే విధమైన నియమాలు ఇతర రకాల అర్పణలను నియంత్రించినది: దహనబలులు, పాపపరిహారార్థబలులు, అపరాధపరిహారార్థబలులు, మరియు ధాన్య నైవేద్యములు. [18]21వ అధ్యాయంలో జాబితా చేయబడిన పని నుండి ఒక యాజకుని అనర్హుని చేసే లోపాలకు మరియు ఈ అధ్యాయంలో కనిపించే జంతువుల యొక్క లోపాలకు మధ్య సారూప్యత కనిపిస్తుంది. "పరిశుద్ధ ఆవరణ పనుల నుండి అహరోను వారసులను అనర్హులు చేసిన శారీరక వైకల్యాల జాబితా బలి అర్పించబడే జంతువులకు వర్తించబడుతుంది [22:22, 24]," అని R. K. Harrison చెప్పారు. (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 213.) [19]24వ వచనములో, NASBలో "దాని వృషణాలతో" అనునది ఇటాలిక్లో ఉన్నది, ఈ పదాలు హెబ్రీ వచనంలో కనుగొనబడలేదని సూచిస్తుంది. చదువరికి ఈ భాగం స్పష్టంగా అర్థమగులాగున అవి అనువాదకునిచే చేర్చబడినాయి. "వృషణాలు" అను పదమును చాలా ఆంగ్ల అనువాదాలు చేర్చాయి. కురూపియైన జంతువును యెహోవాకు బలిగా అర్పించుట అనునది ఈ నియమం నిషేధించినది. [20]Martin Noth, *Leviticus*, rev. ed., Old Testament Library (London: SCM Press, 1977), 163.

[21]Allen P. Ross, *Holiness to the Lord: A Guide to the Exposition of the Book of Leviticus* (Grand Rapids, Mich.: Baker Academic, 2002), 393-94. ఈ చట్టం "వారు తమ ఆచార అవసరాలకు అనుగుణంగా ఉంటారని, తమ చిన్న మందను తగ్గించే కొన్ని ఆచారాలు కలిగియున్న వారికి కొంత భద్రతను కల్పించినది" అని మరియొక మూలం చెప్పుచున్నది. (John H. Walton, Victor H. Matthews, and Mark W. Chavalas, *The IVP Bible Background Commentary-Old Testament* [Downers Grove, Ill.: InterVarsity Press, 2000], 137.) వ్యాఖ్యాతలు ఈ సూచనల మధ్య ఉన్న మరియు ద్వితీయోపదేశకాండము 22:6లో కనబడే వాటికి సమాంతరాలు చూస్తున్నారు, అది దాని పిల్లతో ఒక పక్షిని చంపుట నిషేదిస్తుంది, మరియు ఇశ్రాయేలీయులు తమ తల్లి పాలలో ఒక పిల్లవాడిని ఉడికించుటను నిషేదించిన వాక్యభాగాలు (నిర్గమ. 23:19; 34:26; ద్వితీ. 14:21). [22]Samuel E. Balentine, *Leviticus*, Interpretation (Louisville: John Knox Press, 2002), 171. [23]Balentine ఇలా వ్రాసాడు, "'నేను మిమ్మును పరిశుద్ధపరచుదును' (వ. 32) అను మాట దేవుడు పరిశుద్ధులను విఫలమగునట్లు చేయడు అనే వాగ్దానము చేస్తుంది. ఏడు సంభవాలలో ఏడవదిగా (20:8; 21:8, 15; 21:23; 22:9, 16, 32), 'నేను మిమ్మును పరిశుద్ధపరచుదును' అను మాట ఇశ్రాయేలు మధ్య దేవుని యొక్క మారని సమర్పణను చూపుతుంది, వారి విధేయతలో వారిని

పరిశుద్ధపరచుచు, వారి వైఫల్యాలలో వానిని క్షమిస్తూ, దేవుడు కోరు పరిశుద్ధతను పొందుకొనుటకు వారిని నూతన సాధ్యతలలోనికి నడిపిస్తుంది" (Ibid., 172).